# నెలవంక

# NELAVANKA

## TELUGU SONGS FOR CHILDREN



SONGS BOOKLET

Saptaparni & Nadavinodini

# నెలవంక

పూర్వకాలంలో బాలబాలికల చిత్తవృత్తులకు అనుగుణంగా ఉన్న సారస్వతం ప్రచారంలో ఉండేది. లిఖిత రూపంలో లేని ఈ సారస్వతం, ఆ నోటి నుంచి ఆ నోటికీ ఒక తరం నుంచి మరొక తరానికీ అందించబడుతుండేది. తండ్రులు, తాతలు, తల్లులు, అమ్మమ్మలు, నాయనమ్మలు తాము చిన్నతనంలో నేర్చుకున్న ఆటపాటలను పిల్లలకు నేర్పించి, వారిని ఆడిస్తూ పాడిస్తూ ఆనందిస్తుండే వారు.

ఇంగ్లీషు చదువులు వచ్చాక, పెద్దలు మనకి వదలి వెళ్లిన బాల గేయి సాహిత్య సంపద చాలా వరుకు మరుగునపడి పోయింది. కాలక్రమేణా సామాజిక వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల ఈనాటి బాలబాలికలకు ఉపకరించే, ఆధునిక బాలగేయ సాహిత్యం కూడా వస్తూనే ఉంది. పసి పిల్లల మనసుల్లో సాంస్కృతిక బీజాలు నాటే పాటలు ఎన్నెన్నో ఉన్నాయి.

బాలలకు ఆటపాటలుతో కూడిన విజ్ఞానాన్ని అందిస్తే వారి మానసికవికాసానికి ఎంతగానో తోడ్పడ గలదనే నమ్మకంతో, ప్రాచీన ఆధునిక బాలగేయ సారస్వతం నుండి ఆణిముత్యాలు కొన్నింటిని ఏరి సీడీ, కాసెట్ల రూపంలో **'సప్తపర్ణి'**, **'నాదవినోదిని'** సంయుక్తంగా సమర్పించే ఈ బాలగేయ మంజరి ని మీరు ఆదరించి ప్రోత్సాహం అందిస్తారని మా ఆశ.

ఈ కేసెట్లు / సీడీలలోని పాటలు చాలా వరకు పూర్వకాలంనుంచి వినవస్తున్న పాటలే ! ఇంత అందమైన పాటలు ఎవరు వ్రాసారో కూడా తెలియదు. అందువల్ల వారి పేర్లను ఇందులో పొందుపరచలేక పోయము. ఆధునిక కవులు వ్రాసిన పాటలుకు మాత్రం వారిపేర్లను ఆగేయాల పైన పేర్కొన్నాము.

# C R E D I T S

**పాడినచిన్నారులు :**

| | | | |
|---|---|---|---|
| ***SINGERS :*** | అపురూప | – | APUROOPA |
| | సాయిదరహాస్ | – | SAI DARAHAAS |
| | తేజస్వి | – | TEJASVI |
| | ఐశ్వర్య | – | AISHWARIYA |
| | సాధన | – | SADHANA |
| | స్రవంతి | – | SRAVANTI |
| | ప్రణవి | – | PRANAVI |
| | ప్రశాంతి | – | PRASHANTI |
| | కీర్తన | – | KEERTANA |
| | శిరీష | – | SHIRISHA |
| | శ్యామలి | – | SHYAMALI |
| | మాధవి | – | MADHAVI |
| | గాయిత్రి | – | GAYATRI |
| | శ్రావణి | – | SHRAVANI. |

**వాద్య సహకారం అందించిన కళాకారులు**

| | | |
|---|---|---|
| 1. కీబోర్డు | – | వినోద్ బాబు. |
| Key Board | – | Vinod Babu |
| 2. వేణువు | – | దత్తాత్రేయులు . |
| Flute | – | Dattatreyulu |
| 3. వీణ | – | మేడూరి శ్రీనివాస్ . |
| Veena | – | Meduri Srinivas |
| 4. తబలా | – | శివశంకర్, పవన్. |
| Tabla | | Shiv Shanker, Pavan |
| 5. పాడ్స్ | – | ప్రశాంత్. |
| Pads | – | Prashant |
| 6. స్టుడియో | – | దైవవాణి. |
| Studio | – | Deiva vani |
| 7. Sound Engineer | – | Mahesh Babu |



రూపకల్పన-నిర్వహణ - పాలగుమ్మివిశ్వనాధం

Concept & Execution :
SHRI PALAGUMMI VISHWANADHAM

Illustrations by : Shrikant Kolhe
Designed by : Mavericks Design Studio

# CONTENTS

## బాల గేయ మంజరి
## Volume – 1


| నెం .మొదటి పంక్తి | పేజ్ నెం. |
|---|---|
| 1. చుట్టాల సురభి<br>Chuttaala Surabhi | 3 |
| 2. అ ఆ ఇ ఈ ఉ ఊ<br>A Aa E Ee U Uoo | 4 & 5 |
| 3. చెమ్మ చెక్క<br>Chemma Chekka | 6 & 7 |
| 4. ఒప్పుల కుప్ప<br>Oppula Kuppa | 8 & 9 |
| 5. నీచేతులేమయ్యాయ్<br>Nee Chetulemaiyyayi | 10 & 11 |
| 6. ఉత్తుత్తి పళ్ళు<br>Uttuti Pallu | 12 & 13 |
| 7. పిట్టమ్మ పిట్ట<br>Pittamma Pittaa | 14 & 15 |
| 8. సీతమ్మ వాకిట<br>Seetamma Vaakita | 16 & 17 |
| 9. కోలాటంబులు వేయుదమా<br>Kolaatambulu Veyudamaa | 18 & 19 |
| 10. చందమామ<br>Chandamaama | 20 & 21 |
| 11. కడలి నీరు<br>Kadali Neeru | 22 & 23 |
| 12. గురువింజగుమ్మడి<br>Guruvinja Gummadi | 24 & 25 |


## బాల గేయ మంజరి
## Volume - 2


| నెం.మొదటి పంక్తి | పేజ్ నెం. |
|---|---|
| 1. వెనకా వెనకా<br>Venaka Venaka | 26 & 27 |
| 2. భలే ఎలక సవారి<br>Bhale Elaka Savaari | 28 & 29 |
| 3. ఉత్తముని పేరేమి<br>Uttamuni Peremee | 30 & 31 |
| 4. కొండేకు పూలు జుట్టవే<br>Kondeku Poolu Juttave | 32 & 33 |
| 5. నలుపు నలుపనియేరు<br>Nalupu Nalupani | 34 & 35 |
| 6. ధగ ధగ మెరిసే -<br>Dhaga Dhaga | 36 & 37 |
| 7. కంచికీ పోతావ కృష్ణమ్మ<br>Kanchiki Potaava Krishnamma | 38 & 39 |
| 8. నల్ల నల్లని వాడు<br>Nalla Nallani Vaadu | 40 & 41 |
| 9. మా ఇల్లంటే మాకిష్టం<br>Maa illante Maakishtam | 42 & 43 |
| 10. ఉడతా ఉడతా<br>Udata Udata | 44 & Back cover |

గానం :
అపురూప

# 1. చుట్టాల సురభి

చుట్టాల సురభి బొటన వేలు
కొండీల కొరివి చూపుడు వేలు
పుట్టు సన్యాసీ మధ్య వేలు
ఉంగరాల భోగీ ఉంగరపు వేలు
పెళ్లికి పెద్ద చిటికెనవేలు

తిందాం తిందాం ఒక వేలు
ఎట్లా తిందాం ఒక వేలు
అప్పుచేసి తిందాం ఒక వేలు మరి
అప్పెట్ల తీరుతుంది ఒక వేలు
ఉన్నా కదా నేనన్నింటికీ
పొట్టి వాణ్ణి గట్టి వాణ్ణి బొటనవేలు ||

Singer: Apuroopa

# 1. CHUTTAALA SURABHI

Chuttaala surabhi botanaa velu
Kondila korivi choopudu velu
Puttu sanyasi madhya velu
Ungaraala bhogee ungarapu velu
Pelliki pedda chitikena velu ||

Thindaam thindaam oka velu
Etlaa thindaam oka velu
Appuchesi thindaam oka velu mari
Appetla theeruthudi oka velu
Unna kadaa nenannintiki
Potti vaanni gatti vaanni botana velu ||

గానం :
సాయిదరహాస్

## 2. అ ఆ ఇ ఈ

రచన :
పాలగుమ్మి విశ్వనాథం

అ ఆ ఇ ఈ ఉ ఊ - అందరిలోను మెప్పు
అ ఆ లన్నీ వస్తే - అటుకులు బెల్లం నీకు
ఒకటి రెండు మూడు - నువ్వు మంచిగ ఉండు
నాలుగు అయిదు ఆరు - నీది మంచి పేరు
ఏడు ఎనిమిది తొమ్మిది - అక్క ఎంతో మంచిది
పది పది పది - నీ చేతికి వేళ్ళు పది
పది పది ఇరవై - మొత్తం వేళ్ళు ఇరవై
ఇరవై ఇరవై నలభై - నాన్న వయసు నలభై
నలభై నలభై ఎనభై - తాత వయసు ఎనభై
యాభై యాభై నూరు - మాది మంచి ఊరు
అ ఆ లన్నీ వస్తేను అమ్మ దొంగ అంటుంది
అంకెలు అన్నీ చెపితేను - అటుకులు బెల్లం ఇస్తుంది
మా అమ్మ ఎంతో మంచిది
మా అమ్మ ఎంతో మంచిది ||

Singer: Sai Darahas

## 2.A Aa E Ee U Uu

Writer : Palagummi Vishwanadham

A Aa E Ee U Uu – andarilonu meppu

A Aa lanni vaste – atukulu bellam neeku

Okati rendu moodu – nuvvu manchiga undu

Naalugu aidu aaru- needee manchi peru

Edu enimidi thommidi- akka entho manchidi

Padi padi padi- nee chetiki vellu padi

Padi padi iravai- mottam vellu iravai

Iravai Iravai nalabhai- nanna vayasu nalabhai

Nalabhai nalabhai enabhai – taata vayasu enabhai

Yabhai yabhai nooru – maadi manchi ooru

A aa lanni vastenu amma donga antundi

Ankelu anni chepitenu – attukulu bellam istundi

Maa amma entho manchidi

Maa amma entho manchidi II

గానం :
తేజస్వి, ఐశ్వర్య

# 3. చెమ్మ చెక్క

॥ ప ॥ చెమ్మ చెక్క చారడేసి మొగ్గ
అట్లు పోయంగ ఆరగించంగ ॥

॥ చ ॥ ముత్యాల చెమ్మ చెక్క ముగ్గులేయంగ
రత్నాల చెమ్మ చెక్క రంగులేయంగ
పగడాల చెమ్మ చెక్క పందిరేయంగ
పందిట్లో మా అన్న పెండ్లి చేయంగ ॥

॥ చ ॥ పందిట్లో పాపరాజు పరుగులెత్తంగ
పాలీయ వచ్చెనా పడతి పద్మాక్షి
రత్నాల బిడ్డలు రంగు లేయంగ
ముత్యాల కొమ్మలు ముగ్గు లేయంగ ॥

॥ చ ॥ పందిట్లో ఒకపాప పరుగులెత్తంగ
మా అక్క జడలోను జాజి పూల దండ
మోలీలదండ దండో దండ ॥

॥ చ ॥ పై పై ముద్ద ప్రధాన ముద్ద లాల్ పీచు లంకసాని
సొంటి కొమ్ము సోమాలింగం గచ్చా పప్పుగలకోడి
అప్పటి తిప్పటి తాండ్ర అయ్యవారి తాండ్ర
అల్లిబిల్లి తాండ్ర అయ్యవారి ఒడిలో తాచుపాము ॥

Singers: Tejasvi,
Aishwarya

## 3.CHEMMA CHEKKA

Chemma chekka charedesi Mogga
Atlu Poyanga araginchanga II

Muthyala chemma chekka mugguleyanga
Ratnala chemma chekka rangu leyanga
Pagadaala chemma chekka pandireyanga
Panditlo maayanna pendli cheyanga II

Panditlo paaparaju Parugulettanga
Paaliya vatchena padati padmakshi
Ratnaala biddalu Rangu leyanga
Muthyala kommalu muggu leyanga II

Panditlo okka paapa parugulettanga
Maa akka jadalonu jaaji poola danda
Morila danda dando danda II

Pai pai mudda pradhana mudda laalpeechu lankasaani
Sonti kommu Somalingam gachaa pappu galakodi
Appati thippati taandra ayyavaari taandra
Allibilli taandra ayyavaari odilo thachupaamu II

గానం :
ప్రశాంతి, కీర్తన

# 4. ఒప్పుల కుప్ప

ఒప్పుల కుప్ప ఒయ్యారి భామ
సన్న బియ్యం చాయ పప్పు ॥
పాలు నెయ్యి పాయసం పొయ్యి
నీ మగడు తింటే ఆనందమట్టే ॥

ఒప్పుల కుప్ప ఒయ్యారి భామా
మినపా పప్పూ మెంతీ పిండీ
తాటి బెల్లం తవ్వెడు నెయ్యి
గుప్పెడు తింటే కులుకులాడి
నడుము గట్టి నా మాట బట్టీ
ఒప్పులకుప్ప ఒయ్యరిభామ
సన్నబియ్యం చాయ పప్పు ॥

Singers: Prashanti,
Keerthana

# 4. OPPULA KUPPA

Oppula kuppa oyyari bhama
Sanna biyyam chaaya pappu ll
Paalu neyyi paayasam poyyi
Nee magadu thinte Aanandamatte ll

Oppula kuppa oyyari bhama
Minapaa pappu menthee pindi
Taati bellam tavvedu neyyi
Guppedu thinte kulukulaadi
Nadumú gatti naamata batti
Oppula kuppa oyyari bhama
Sanna biyyam chaaya pappu ll

గానం -
ప్రణవి, తేజస్వి

# 5. నీ చేతులేమయ్యాయ్

నీచేతులేమయ్యాయ్? పిల్లెత్తుకుపోయింది
పిల్లిని ఎందాక తరిమావ్? గోల్కొండదాకా
గోల్కొండ ఏమిచ్చింది? గుడ్డిగవ్వ ॥
గుడ్డిగవ్వ ఏంచేశావ్? గడ్డిమోపులో దాచాను
గడ్డిమోపు ఏమిచ్చింది? ఎద్దుబండినిచ్చింది ॥
ఎద్దుబండి ఏంచేశావ్? బండివాడికిచ్చాను
బండివాడు ఏమిచ్చాడు? పూలదండనిచ్చాడు ॥
పూలదండ ఏంచేశావ్? పాలవెల్లికి కట్టాను
పాలవెల్లి ఏమిచ్చింది? బాలకృష్ణుని ఇచ్చింది ॥
బాలకృష్ణుని ఏంచేశావ్? గొల్లభామకి ఇచ్చాను
గొల్లభామ ఏమిచ్చింది? వెన్నముద్ద ఇచ్చింది ॥
వెన్నముద్ద ఏంచేశావ్? చిన్న అత్తకిచ్చాను
చిన్న అత్త ఏమిచ్చింది ? చక్కని బావ ఇచ్చింది
బావ పేరు బంతి పూవు? నా పేరు సన్న జాజి ॥

Singers: Pranavi,
Tejasvi

# 5. NEE CHETULEMAYYAY

Nee chetulemayyay? - Pillettuku poyindi

Pillini endaaka tarimaav? Golcondadaaka

Golconda emichindi ? Guddi gavva

Guddi gavva emichesaavu ? Gaddimopulodaachanu

Gaddimopu emitchindi? Eddu bandinichindi

Eddu bandinemchesaav ? Bandivaadikichaanu

Bandivaadu emichaadu? Pooladanda nichaadu

Pooladanda emicheshaav? Paalavelliki kattaanu

Paalavelli emichindi ? Baalakrishnuni ichindi

Baalakrishnuni emichesaav? Gollabhaamaki ichaanu

Gollabhaama emichindi ? Vennamudda ichindi

Vennamudda emichesaav? Chinna attakki ichaanu

Chinna atta emichindi? Chakani baava ichindi

Baava peru banthi puvvu – Naa peru sanna jaaji ll

గానం : తేజస్వి,
ఐశ్వర్య

# 6. ఉత్తుత్తి పళ్లు

ఉత్తుత్తి పళ్లు ఉత్రాణి పళ్లు నేరేడి పళ్లు నిమ్మ పళ్ళు
తోడి పిల్లల్లారా దొంగైన పిల్ల తన మొగుడి పేరేమో తానే చెప్పాలి ॥

ఉత్తుత్తి పళ్లు ఉత్రాణి పళ్ళు నేరేడి పళ్ళు నిమ్మ పళ్ళు
సూరమ్మ దొంగ। సూరమ్మ దొంగ ముద్దుల సూరమ్మ నీ మొగుడి పేరేమి?

నా చెల్వ పేరొచ్చి నే చెప్పనమ్మా
చెప్పాలి దొంగయితె తప్పదోయమ్మ
సూరమ్మ నీ మొగుడి పేరేమి?
నా మొగుడు పేరొచ్చి నారింజ పండు ॥

ఉత్తుత్తి పళ్లు ఉత్రాణి పళ్ళు నేరేడి పళ్ళు నిమ్మ పళ్ళు
వెంకమ్మా దొంగా। చిట్టీ వెంకమ్మా నీ మొగుడి పేరేమి?
నా చెల్వ పేరొచ్చి నా చిట్టి మొగుడు ॥

ఉత్తుత్తి పళ్లు ఉత్రాణి పళ్ళునేరేడిపళ్ళు నిమ్మపళ్ళు
అన్నపూర్ణ దొంగ। అన్నపూర్ణ దొంగ నీ చిన్ని మొగుడి పేరేమిటో చెప్పమ్మా
నా చిన్ని మొగుడొచ్చి ఆ చందమామ ॥

ఉత్తుత్తి పళ్ళు ఉత్రాణి పళ్ళు నారింజపండ్లు నిమ్మపళ్ళు
సీతమ్మ దొంగ! సీతమ్మ దొంగ సొగసుల సీతమ్మ
నీ మొగుడు పేరేమి?
పాలసంద్రంమీది బాలకృష్ణుడు ॥

Singers: Tejsavi,
Aishwarya

# 6. UTTUTTI PALLU

Uttutti pallu utrani pallu
Neredi pallu nimma pallu
Thodi pillallaaraa dongaina pilla
Tanamogudi peremo thaane cheppali ll

Uttutti pallu utrani pallu Neredi pallu nimma pallu
Soormma donga! soormma donga muddula surma nee mogudi peremi ?
Na chelva perachi ne cheppanamma Cheppali dongaite tappadoyyama
Sooramma nee mogudi peremi ?
Naa mogudu perochhi naarinja pandu ll

Uttutti pallu utrani pallu Neredi pallu nimma pallu
Venkamma dongaa chitti venkamma Nee Mogudi Peremi?
Naa chevula perochi Na chitti mogudu ll

Uttutti pallu utrani pallu Neredi pallu nimma pallu
Annapurna donga! annapurna donga nee chinna mogudi peremito cheppamma
Na chinni mogudocchi aa chandamama ll

Uttutti pallu utrani pallu
Naarinja pandlu nimma pallu
Seetamma donga! Seetamma donga sogasula seetamma
Nee mogudu peremi ?
Paalasandram meedi baala krishnudu ll

గానం -
ప్రశాంతి, కీర్తన.

# 7. పిట్టమ్మ పిట్ట

పిట్టమ్మ పిట్ట పిట్టమ్మ పిట్ట
ఏమిపిట్ట? చిలక పిట్ట
ఏమి చిలక? తెలుపు చిలక
ఏమి తెలుపు? హంస తెలుపు ॥
ఏమి హంస? రాజ హంస
ఏమి రాజు? మృగ రాజు
ఏమి మృగము? వన మృగము ॥
ఏమి వనము? పూల వనము
ఏమి పూలు? జాజి పూలు
ఏమి జాజి? గుత్తి జాజి ॥
ఏమి గుత్తి? కవ్వం గుత్తి
ఏమి కవ్వం? చల్ల కవ్వం
ఏమి చల్ల? మంచు చల్ల ॥
ఏమి మంచు? పొగ మంచు
ఏమి పొగ ? దీపం పొగ
ఏమి దీపం? గోడ దీపం ॥
ఏమి గోడ? కోట గోడ
ఏమి కోట? తులసి కోట
ఏమి తులసి? రామ తులసి ॥
ఏమి రామ? ఆత్మరామ ॥

Singers: Prashanti,
Keerthana

# 7. PITTAMMA PITTA

Pittamma pitta Pittamma pitta

| | |
|---|---|
| Emi pitta? | chilaka pitta |
| Emi chilaka? | telupu chilka |
| Emi telupu? | hamsa telupu II |
| | |
| Emi hamsa? | raaja hamsa |
| Emi raaju? | mruga raaju |
| Emi mrugamu? | Vana mrugamu II |
| | |
| Emi vanamu? | poola vanamu |
| Emi poolu? | jaaji poolu |
| Emi jaaji? | gutti jaaji II |
| | |
| Emi gutti? | kavvam gutti |
| Emi kavvam? | challa kavvam |
| Emi challa ? | manchu challa II |
| | |
| Emi Manchu ? | pogamanchu |
| Emi pogaa ? | deepam pogaa |
| Emi deepam ? | goda deepam II |
| | |
| Emi goda? | kota goda |
| Emi kota? | tulasi kota |
| Emi tulasi ? | raama tulasi II |
| Emi raama? | Aatma raama II |

గానం :
తేజస్వి, ప్రశాంతి,
శిరీష, సాధన

# 8. సీతమ్మ వాకిట చిరుమల్లె చెట్టు

॥ప ॥ సీతమ్మ వాకిట చిరుమల్లె చెట్టు
చిరుమల్లె చెట్టేమొ చితుక పూసింది ॥

॥ చ ॥ చెట్టు కదలకుండ కొమ్మ వంచండీ
పట్టి పూలుకోసి బుట్టనింపండీ ॥

॥ చ ॥ అందులో పెదపూలు దండ గుచ్చండీ
దండ తీసుకెళ్ళి సీతకివ్వండీ ॥

॥ చ ॥ దాచుకో సీతమ్మ దాచుకోవమ్మా
దాచుకోకుంటేను దోచుకుంటారు
దాచుకో సీతమ్మ రాముడంపాడు
దొడ్డి గుమ్మంలోన దొంగలున్నారు ॥

Singers : Tejasvi, Prashanti, Sirisha, Sadhana

## 8. SEETAMMA VAAKITA CHIRUMALLE CHETTU

Seetamma vaakita chirumalle chettu
Chirumalle chettemo chituka poosindi ll

Chettu kadalakunda kommavanchandi
Patti poolukosi butta nimpandi ll

Andulo pedapoolu danda guchandi
Dandateesukelli seethakivvandi ll

Daachuko seethamma daachukovamma
Daachuko kuntenu dochukuntaaru ll

Daachuko seethamma raamudampaadu
Doddi gummamlona dongalunaaru ll

గానం : ప్రణవి,
శ్యామలి, గాయత్రి,
మాధవి

# 9. కోలాటంబులు వేయుదమా

॥ ప ॥ కోలాటంబులు వేయుదమా
కోరిక తీరగ అందరము మనమందరము
చాలా సంతోషంబుగను
సభికులు మెచ్చెడి తీరుగను ॥

॥ చ ॥ గుప్పా గుప్పన గంతులు వేస్తూ
ఒప్పుగ జడలు వేయుదమా

ఒప్పుగ వేసిన జడలన్నీ
ఓపిక తోడుత విప్పుదమా

॥ చ ॥ కోలాటంబులు వేయుదమా
కోరిక తీరగ అందరము
స గ రి గ స గ రి గ స గ రి గ మా యని
చాలా సంతోషంబుగను
సభికులు మెచ్చెడి తీరుగను ॥

Singers : Pranavi,
Shamili, Gayatri,
Madhavi

## 9. KOLAATAMBULU VEYUDAMAA

Kolaatambulu veyudamaa
Korika theeraga andaramu manamandaramu
Chaala santhoshambhuganu
Sabhikulu mechedi teeruganu ll

Guppu guppuna gantulu vesthu
Oppuga jadalu veyudamaa
Oppuga vesina jadalanni
Opika toduta vippudamaa ?

Kolaatambulu veyudamaa
Korika theeraga andaramu
Sa ga ri ga sa ga ri ga sagarigamaayani
Chaala santhoshambuganu
Sabhikulu metchedi theeruganu ll

గానం : ప్రణవి

# 10. చందమామ

|| ప || చందమామ చందమామ ఓ చందమామ
అందచందాల ముద్దు చందమామ ||

|| చ || పాలకడలి తరగలందు చందమామ
బాలుడవై పుట్టినావు చందమామ
ఫాలాక్షు శిరమందు చందమామ
బాలచంద్ర రేఖ నీవు చందమామ ||

|| చ || పాలు త్రాగు పిల్లలకు చందమామ
పాల వెల్లి బంతి వీవు చందమామ
చల్లగ మా తోడు రావో చందమామ
పిల్లలందరి మామ చందమామ ||

|| చ || సందెవేళ చుక్క ఓ చందమామ
తల్లీగావలె మాకు ఓచందమామ
చల్లనీ చందురుడు ఓచందమామ
తండ్రి గావలె మాకు ఓచందమామ ||

|| చ || వరపుత్రి జానకి ఓచందమామ
వదినె గావలె మాకు ఓ చందమామ
దక్షిణపు దిశచుక్క ఓ చందమామ
అక్కగావలె మాకు ఓచందమామ ||

|| చ || బంగారి సూర్యుడు ఓచందమామ
బావ గావలె మాకు ఓ చందమామ
మాపటీలి చుక్క ఓచందమామ
మరిది కావలె మాకు ఓ చందమామ
మల్లెల్ల శ్రీలక్ష్మి ఓ చందమామ
చెల్లెగావలె మాకు ఓ చందమామ ||

Singer: Pranavi

## 10.CHANDAMAAMA

Chandamaama chandamaama O chandamaama
Andaa chandaala muddu chandamaama ll
Paalakadali taragalandu chandamaama
Baaludavai puttinaavu chandamaama
Phaalakshu siramandu chandamaama
Baalachandrarekha neevu chandamaama ll

Paalu thraagu pillalaku chandamaama
Paala velli banthi neevu chandamaama
Challaga maatodu raavo chandamaama
Pillalandari maama chandamaama ll

Sandevela chukka O chandamaama
Talli gaavale maaku O chandamaama
Challani chandurudu O chandamaama
Tandri gaavale maaku O chandmaama ll

Varaputri jaanaki O chandamaama
Vadine gaavale maaku O chandamaama
Dakshinapu disachukka O chandamaama
Akkagaavale maaku O chandamaama ll

Bangaari suryudu O chandamaama
Baavagavale maaku O chandamaama
Maapatili chukka O chandamaama
Maridi kavale maaku O chandamaama
Mallella srilakshmi O chandamaama
Chellegaavale maaku O chandamaama ll

గానం : శ్రావణి

# 11. కడలి నీరు

రచన :
నార్ల చిరంజీవి

కడలినీరు కడుపునిండా
తాగివచ్చేను మబ్బు దండూ వచ్చేను
మబ్బూ చూసి దుబ్బు నరికి
ఒళ్ళూ వంచేను రైతు మళ్ళూ చేసేను ॥

కొండ మీద కుండ పోత
వానకురిసేను ఏరు తానమాడేను
ఏరు చూసి కోడెగిత్త రంకె వేసేను
రైతు గుండె పొంగేను ॥

గట్టు నరికి పుట్ట నరికి
చదును చేసేను పొలము పదును చేసేను

గళ్ళూ తీసి మళ్ళలోకి నీళ్ళూ పెట్టేను రైతు
తళ్ళూ పెట్టేను ॥

నీరు పెట్టి నారునాటి గట్టు లెక్కగా
కాలమిట్టే గడిచేను
పచ్చ మొక్క పెరిగీ పెరిగీ
పండీ ఒరిగేను పసడి పండీ వచ్చేను ॥

కోతకోసి కుప్పవేసి
నూర్చి తెచ్చేను రైతు గాదె నింపేను
పాడి పంట కొదువలేక
పిల్లా పాపలు సదా చల్లగుందురు ॥

Singer: Shravani

# 11. KADALI NEERU

Writer: Narla Chiranjeevi

Kadali neeru kadupu nindda thagi vachenu,
mabbu dhandu vachenu
Mabbu choosi – dubbu Nariki
Ollu vanchenu raitu Mallu chesenu ll

Konda meeda kunda potha
Vaana kursenu- eru Taana maadenu
Eru choosi kodegitta Ranke vesenu raitu
Gunde pongenu ll

Gattu nariki putta nariki
Chadunu chesenu polamu Padunu chesenu
Gallu theesi mallaloki
Neellu pettenu raitu
Tallu pettenu ll

Neerupetti naarunaati Gattulekkaga
Kaala mittegadichenu
Patccha mokka perigi perigi
Pandi origenu pasidi
Pandi vatchenu ll

Kotha kosi kuppa vesi
Noorchi thechenu raitu Gaadhenimpenu
Paadi panta koduvaleka
Pilla papalu sadaa Challagundurull

గానం : శ్యామలి

## 12. గురువింజ గుమ్మడి

రచన : గంగరాజు సుశీలాదే

॥ ప ॥ గురువింజ గుమ్మడీ ॥ గురువింజ గుమ్మాడీ ॥

॥ చ ॥ ఉరిమిందీ ఉరిమిందీ ఉరుము ఉరిమిందీ
ఉలికీపడి మా చెల్లీ బెదరి చూసింది ॥

॥ చ ॥ మెరిసింది మెరిసిందీ మెరుపు మెరిసిందీ
కిలకిలా మా పాప నవ్వి మురిసిందీ ॥

॥ చ ॥ వీచింది వీచిందీ గాలి వీచింది
చల్లగా మాచెల్లీ నిద్దరోయిందీ ॥

॥ చ ॥ కురిసింది కురిసిందీ వాన కురిసిందీ
చిన్నారి నవ్వుల్లోనే తేనె కురిసిందీ ॥

॥ చ ॥ విరిసింది విరిసిందీ మల్లె విరిసిందీ
బుల్లితలలో పూలు తురుము కొమ్మంది ॥

॥ చ ॥ పిలిచింది పిలిచిందీ అమ్మ పిలిచిందీ
పరుగు పరుగున పాప ఒళ్ళో వ్రాలింది ॥

॥ చ ॥ ప్రేమగా ముద్దిచ్చి కౌగిలిచ్చింది
పియమార లాలించీ బువ్వ పెట్టిందీ ॥
అమ్మ ఒడిలో చెల్లీ నిద్దరోయిందీ
నిద్దట్లోను ఎందుకో నవ్వుకుంటుంది ॥

Singer : Shameli

## 12. GURUVINJA GUMMADI

Writer:
Gangaraaju Susheela devi

Guruvinja gummadi  Guruvinja gummadi ll

Urimindi urimindi urumu urumindi
Uliki padi maa chelli bedari choosindi ll

Merisindhi merisindhi  merupu merisindhi
Kilakila maa paapa navvi mursindhi ll

Veechindhi veechindhi  gaali veechindhi
Challaga maa chelli niddaraoyindhi ll

Kursindhi kursindhi vaana kursindhi
Chinnaari navvu lone thene kursindhi  ll

Virisindhi virisindhi  malle virisindhi
Bulli talalo puvulu  turumu kommandhi ll

Pilichindhi pilichindi amma pilichindhi
Parugu paruguna paapa ollo vraalindhi  ll

Premagaa muddichi kaugilichindi
Priyamaara laalinchi buvva pettindhi  ll

Amma odilo chelli niddraoindhi
Niddattlo enduko navukuntundi ll

# 1. వెనకా వెనకా వేముల తోట



వెనకా వెనకా వేముల తోట
కనకా పండ్లు కాముని రూపులు
వాగూ నీళ్ళు వనముల పత్రి
మెత్తని కాళ్ళు మేచక శంకులు
దూది మడుగులు దుప్పటి రేకులు
తెల్లనీ గుళ్ళో నల్లని వినాయకా
నాల్గు చేతులా నీకు నమస్కారమయ్యా ॥

ఏనుగు ఏనుగు నల్లన ఏనుగు కొమ్ముల తెల్లన
ఏనుగు మీద రాముడు ఎంతో చక్కని దేముడు ॥

చేతవెన్న ముద్ద చెంగల్వ పూదండ
బంగారు మొలతాడు పట్టుదట్టి
సందిట కడియాలు సరిమువ్వ గజ్జెలు
చిన్ని కృష్ణమ్మ నిన్ను చేరికొలుతు ॥

గోరంత దీపమ్ము కొండలకు వెలుగు
గోపాల కృష్ణమ్మ గోవులకు వెలుగు
మాడంత దీపమ్ము మేడలకు వెలుగు
మా రాజు అబ్బాయి మా కళ్ళ వెలుగు ॥

తారంగం తారంగం తాండవకృష్ణ తారంగం
వేణునాదం తారంగం వెంకట రమణా తారంగం
వెన్న దొంగా తారంగం చిన్ని కృష్ణా తారంగం ॥

Group Song

# 1. VENAKAA VENAKAA VEMULATHOTAA

Venakaa venakaa vemulathota
Kanaka pandlu kaamuni roopulu
Vaagu neellu vanamula patri
Mettani kaallu mechaka shankulu
Doodi madugulu duppati rekulu
Tellani gollo nallani vinaayakaa
Naalgu chetulaa neeku namaskaaramayya ll

Enugu enugu nallana Enugu kommulu tellanaa
Enugu meeda raamudu Ento chakani demudu ll

Chethavenna mudda chengalva poodandaa
Bangaaru molataadu pattudatti
Sandita kadiyaalu sarimuvva gajjelu
Chinni krishnamma ninnu cherikolutu ll

Goranta deepammu kondalaku velugu
Gopaala krishnamma goovulaku velugu
Maadanta deepammu medalaku velugu
Maa raaju abbai maakalla velugu ll

Taarangam taarangam taandava Krishna taarangam
Venunaadam taarangam venkataramana taarangam
Venna dongaa taarangam chinni krishnaa taarangam ll

గానం -
ప్రణవి, శ్యామలి, శ్రావణి

## 2. భలే ఎలక సవారి

రచన :
దేవులపల్లి కృష్ణశాస్త్రి

॥ ప ॥ భలే ఎలక సవారి ఎలాగెక్కు తావో
ఛలో అంటు ప్రతీయింట ఎలా తిరుగుతావో భలేవాడవీవు ॥

॥ చ ॥ ఏదీ మాకు చూపించు ఏనుగ మొగము
ఏదీ చంద్ర వంక వంటి ఏకదంతము
ఇదే వచ్చె నీ గుర్రం ఎలాగెక్కుతావో
కదలనీని బొజ్జ నీవు కదం త్రొక్కుతావో ॥

॥ చ ॥ తినాలంటె ఉండ్రాళ్ళు తీయని అప్పాలు
బనాయించి పోవచ్చు పంచదార పాలు
క్షణం ఉండు మాయింట అదే కోటివేలు
ధనాలొద్దు వరాలొద్దు దయ ఉంటే చాలు ॥

॥ చ ॥ సరేగాని వినాయకా చదువు సంధ్యలుంటయ్
మరీమరీ పనులుంటయ్ ఆట పాటలుంటయ్
మరో సారి మనవులివే మాకు అడ్డురాకు
భరాయించుకోలేము పసివాళ్ళం బాబు ॥

॥ చ ॥ ఫలం ఇచ్చుకుంటాము పత్రి ఇచ్చుకుంటాం
తలోపువ్వు కాళ్ళకాడ దాఖలు చేస్తాము
అలా కాదు తెమ్మంటే అమ్మనడిగి తెస్తాం
పోలో మంటు పరుగెత్తి బోలెడు ఉండ్రాళ్ళు ॥

Singers: Pranavi,
Shamili,
Shravani

## 2. BHALE ELUKA SAVAARI

Writer:
Devulapalli Krishna shastri

Bhale elaka savaari elaakekku thavo
Chalo antu prati intaa ela tirugutaavo bhale vaada veevu ll

Edi maaku choopinchu – enuga mogamu
Edee,chandravanka vanti ekadantam
Ede vache nee gurram elaagekutaavo
Kadalineeni bhojjaneevu kadam trokkutaavo ll

Tinaalante undraallu thiyyani appalu
Banaayinchi povachu panchadaara paalu
Kshnam undu maa inta ade koti velu
Dhanaaloddu varaaloddu daya unte chalu ll

Saregani vinaayakaa chaduvu sandhyaluntaay
Mari mari panuluntaay aata paataluntaay
Marosaari manavulive. maaku adduraaku
Bharayinchukolemu pasivallam baabu ll

Phalam ichukuntaamu, patri ichukuntaam
Talopuvvu kaalla kaada daakhalu chestaamu
Ala kaadu themmante ammanadigi testaam
Polomantu parugetti boledu undraallu ll

గానం-
ప్రణవి, గాయిత్రి

## 3. ఉత్తముని పేరు

ఉత్తముని పేరేమి ఊరిపేరేమి
సత్య పురుషులగన్న సాధ్వి పేరేమి
ఉత్తముడు దశరధుడు ఊరు అయోధ్య
సత్యపురుషులగన్న సాధ్వి కౌసల్య ॥

ఇల్లాళ్ళు ముగ్గురే ఈ దశరథునకు
పిల్లాళ్ళు నలుగురె పేరుగలవారు
అయోధ్యలో వారు అందరున్నారు
సయోధ్యలో వారు సరిలేనివారు ॥

తల్లి తండ్రుల మాట చెల్లించినాడు
ఇల్లాలితో పాటు హింసబడ్డాడు
సీతామహాదేవి సృష్టి లోపలను
మాతల్లి వెలసింది మహనీయురాలు ॥

ఏడు ఏడు ఏండ్లు పదునాలుగేండ్లు
ఎట్టులుంటివి సీత నట్టడవిలోను
లక్ష్మయ్య నా మరిది రక్షిస్తూ ఉండ
నాకేమి భయమమ్మా నట్టడవిలోను ॥

శ్రీరామ జయ రామ శృంగార రామ
కారుణ్యగుణధామ కల్యాణ రామ
జగతిపై రామయ్య జన్మించినాడు
సత్యమ్ము లోకాన స్థాపించినాడు ॥

అయోధ్య రామయ్య అన్నయ్య మాకు
వాలు కన్నుల సీత వదినమ్మ మాకు
రాములంతటివాడు రట్టు పడ్డాడు
మానవులకెట్లమ్మా మాట పడకుండా
దండమ్ము దండమ్ము దశరథరామా
దయ తోడ మముగావు దాక్షిణ్యధామా ॥

Singers: Pranavi,
Gayatri

## 3. UTTAMUNI PERU

Uttamuni peremi ? ooriperemi ?
Satyapurushula ganna saadvi perimi?
Uttamudu dasaratudu ooru ayodhya
Satyapurushula ganna saadvikaushlya II

Illallu muggure ee darsharadhunaku
Pillallu nalugure perugalavaaru
Ayodhyalo vaaru andarunnaaru
Sayodhyalo vaaru sarilenivaaru II

Talli tandrula maata chellinchinaadu
illalitopaatu himsabaddaadu
seetaamahadevi shrustilopalanu
maatalli velasindi mahaneeyuraalu II

Edu Edu endlu padunaalgendlu
Ettu luntivi seeta nattadavilonu
Lakshmayya naa maridhi rakshishto unda
Naakemi bhayamamma nattadavilonu II

Sriraama jayaraama shringaara raama
Kaarunyaguna dhama kalyanaraama
Jagatipai ramayya janminchinaadu
Satyammu lokaana stapinchinaadu II

Ayodhya raamayya annayya maaku
Vaalu kannula seeta vadinamma maaku
Raamulanthati vaadu rattu paddadu
Maanavulaketlamma maata padakundaa II

Dandammu dandammu dasharatha raama
Dayatoda mamugaavu daakshinyadhaama II

గానం :
సాయిదహాస్

# 4. కొండేకు పూలు

కొండేకు పూలు జుట్టవే, అమ్మ నన్ను
గోపాల కృష్ణుడనవే ॥

చిన్నారి నామం పెట్టవే అమ్మ నాకు
వన్నెల సొమ్ము లెట్టవే ॥

వీరుడనీ నన్ను పిలువవే అమ్మ నన్ను
వీరుల ఖ్యాతి అనవే ॥

కుచ్చుల జడలు వేయవే అమ్మ నన్ను
కూర్మావతారుడనవే ॥

పతకాలు నాకు వేయవే అమ్మ నన్ను
అయోధ్య రాముడనవే ॥

చేతివంకిలు నాకు పెట్టవే అమ్మ నన్ను
వైకుంఠ వాసుడనవే ॥

వేలికుంగరం నాకు పెట్టవే అమ్మ నన్ను
వెలలేని కృష్ణుడనవే ॥

మొలకు గజ్జెలు నాకు పెట్టవే అమ్మ నన్ను
మోక్షావతారుడనవే ॥

కాలికందెలు నాకు పెట్టవే అమ్మ నన్ను
కలికావతారుడనవే ॥

ఒళ్లంతా సొమ్ము లేయవే అమ్మ వన్ను
వజ్రాల వాసుడనవే ॥

పట్టు పంచెలు నాకు కట్టవే అమ్మ నన్ను
పార్వతీ తనయుడనవే ॥

Singer: Sai Darahas

## 4. KONDEKU POOLU

Kondeku poolu juttave amma nannu
Gopaala krishnudanave ll

Chinnaari namam pettave amma naaku
Vannela sommu lettave ll

Veerudani nannu piluvave amma nannu
Veerula khyati anave ll

Kucchula jadalu veyave amma nannu
Koormaavataarudanave ll

Patakaalu naaku veyave amma nannu
Ayodhya raamudanave ll

Chetivankilu naaku pettave amma nannu
Vaikunta vaasudanave ll

Velikungaram naaku pettave amma nannu
Velaleni krishnudanave ll

Molaku gajjelu naaku pettave amma nannu
Mokshaavataarudanave ll

Kaalikandelu naaku pettave amma nannu
Kalikaavataarudanave ll

Ollantaa sommu leyave amma nannu
Vajraala vaasudanave ll

Pattu panchelu naaku kattave amma nannu
Parvati tanayudanave ll

గానం :
ప్రణవి, శ్యామలి

## 5. నలుపు నలుపనియేరు

॥ ప ॥ నలుపు నలుపనియేరు
నవ్వేరు  జన మెల్లా
నారాయణుడే నలుపేకాదా ఆ
నారాయణుడే  నలుపే కాదా ?

॥ చ ॥ గరుడూ గంగా పురము శివుడు ధరియించేటి
నీల వర్ణము కడవా నలుపే కాదా ॥

॥ చ ॥  విరజాజి తోటల్లో ఎదిగిన మల్లెలను
వాలిన తుమ్మెదలు నలుపేకాదా ॥

॥ చ ॥ ఆవులు ఎరుపైన అమృతం తెలుపైన
పిండేటి  దుత్తాలె నలుపేకాదా ॥

॥ చ ॥ సుక్కాలు తెలుపైన సూర్యుడు ఎరుపైన
సూసేటి నయనాలె నలుపే కాదా ॥

॥ చ ॥ వడ్లన్నీ ఎర్రంగ వరికూడు  తెల్లంగ
వండేటి బానాలు నలుపేకాదా ?

Singers: Pranavi,
Shamili

# 5. NALUPU NALUPANIYERU

Nalupu nalupaniyeroo
Navveru janamella
Naaraayanude nalupekaadaa aa
Naaraayanude nalupekaadaa?

Gurudu ganga puramu Shivudu dharinchedi
Neela varnamu kadava nalupe kaadaa II

Verajaaji totallo Edigina mallelanu
Vralina tummedalu nalupekaadaa II

Aavulu erupainaa Amrutham telupainaa
Pindete duttale nalupekaadaa II

Sukkaalu telupainaa Suryudu erupainaa
Sooseti nayanaale nalupe kaadaa II

Vadlanni erranga Varikoodu thellanga
Vandeti banaalu nalupekaadaa ?

గానం :
ప్రణవి, గాయిత్రి,
మాధవి, శ్యామలి

# 6. ధగ ధగ మెరిసే

రచన :
చింతా దీక్షితులు

॥ ప ॥ ధగ ధగ మెరిసే కాంతినిచల్లే
కళ్ళు నెమలి కెవరిచ్చారో?
పురి విప్పుతు అది నాట్యమాడగా
తాండవ కృష్ణుడు జ్ఞప్తికిరాడా?

॥ చ ॥ మేఘాలందం నీలాలందం
కాంతల కాటుక కన్నుల అందం
అందాలన్నీ జీవం దాలిచి
నీలో నాట్యం చేసెనే ॥

॥ చ ॥ జ్ఞాపకముంటే చెప్పరాదటే
కృష్ణుని బాల్య క్రీడలు
కృష్ణుని వేణికి నీవా అందము
ఆ వేణి నీకా అందం ॥

॥ చ ॥ చెప్పరాదటే చిన్ని కృష్ణుని
కూకటిముడిలో తాండవమాడిన
నాటి వైభవము నీదే అయితే
కృష్ణ గాధలను కర్ణామృతముగ ॥

॥ చ ॥ నిన్ను బాలకులు నిత్యము కోరుతు
నీతో ఆటలు ఆడేవేళ
వారు కృష్ణులను భావము కలుగును
నిజమంటావా కాదా ॥

Singers : Pranavi, Gayatri, Madhavi, Shamili

# 6. DHAGA DHAGA

Writer: Chinta Dikshitulu

Dhaga Dhaga Merise Kanthini challe
Kallu Nemali Kevarichaaru
Purivipputu adi natyamaadagaa
Thandava krishnudu gnaptikiraada?

Meghaalandam Neelalandam
Kaantala Kaatuka kannula andam
Andaalanni jeevam daalichi
Neelo natyam chesene II

Gnapakamunnte chepparaadatey
Krishnuni balyakreedalu
Krishnuni veniki neeva andam
Aaveni neekaa andamm II

Chepparaadate chinni krishanuni
Kookatimudilo thandavamaadina
Naati vaibhavamu neede aiythe
Krishna gaadhalanu karnaamrutamuga II

Ninnu baalakulu nityamu korutu
Neeto aatalu aadevela
Vaaru krishnulanu bhavamu kalugunu
Nijamantaavaa kaadaa II

గానం : ప్రణవి,
సాయిదరహాస్

# 7. కంచికీ పోతావ కృష్ణమ్మా

కంచికీ పోతావ కృష్ణమ్మా
ఆ కంచి వార్తా లేమి కృష్ణమ్మా ?
కంచిలో ఉన్నదీ అవ్వ
ఆ అవ్వ పెట్టు నాకు బువ్వ ॥

బువ్వ ఉన్నది గాని కృష్ణమ్మా నీకు
పప్పు ఎక్కడి దోయి కృష్ణమ్మా?
అంగడిలో ఇస్తారు అప్పు
ఆ అప్పు పెట్టు నాకు పప్పు ॥

పప్పు ఉన్నదిగాని కృష్ణమ్మా నీకు
కూర ఎక్కడి దోయి కృష్ణమ్మా ?
దొడ్లోన ఉన్నది బీర ఆ
బీర పెట్టు నాకు కూర ॥

కూర ఉన్నది గాని కృష్ణమ్మా నీకు
నెయ్యి ఎక్కడిదోయి కృష్ణమ్మా ?
కొట్టులో కాంతమ్మ చెయ్యి ఆ
చెయ్యి పోయు నాకు నెయ్యి ॥

నెయ్యి ఉన్నది గాని కృష్ణమ్మా నీకు
పెరుగు ఎక్కడిదోయి కృష్ణమ్మా?
ఉన్నయింటీ ఇరుగు పొరుగు ఆ
పొరుగు పోయు నాకు పెరుగు ॥

బువ్వ తిందువుగాని కృష్ణమ్మా నీకు
ఊళ్ళోను పని ఏమి కృష్ణమ్మా?
అక్కడ ఉన్నది అమ్మ నేను
మ్రొక్కి వత్తును కామాక్షమ్మా ॥

Singers : Pranavi,
Sai Darahas

## 7.KANCHIKI POTAAVA KRISHNAMMA

Kanchiki potaava krishnamma
Aa kanchi vaartalemi krishnamma?
Kanchilo unnadi avva aa
Avva pettu naaku buvva II

Buvva unnadi gaani krishnamma neeku
Pappu ekkadidoi krishnamma?
Angadilo isthaaru appu aa
Appu pettu naaku pappu II

Pappu unnadigaani krishnamma neeku
Koora ekkadidoi krishnamma?
Dodlona unnadi beera aa
Beera pettu naaku koora II

Koora unnadigaani krishnamma
Neyyi ekkadidoi krishnamma?
Kottulo kantamma cheyyi aa
Cheyyi poyu naaku neyyi II

Neyyi unnadi gaani krishnamma neeku
Perugu ekkadidoi krishnamma?
Unnayinti irugu porugu aa
Porugu poyyu naaku perugu II

Buvva tinduvugaani krishnamma neeku
Ullonu pani emi krishnamma?
Akkada unnadi amma nenu
Mrokki vattunu kamaakshamma II

గానం :
గాయిత్రి, మాధవి

# 8. నల్ల నల్లని వాడు

॥ ప ॥ నల్ల నల్లని వాడు నామములు కలవాడు
కన్నులకు కానరాడే గోపాల కృష్ణ బాలుడు
కన్నులకు కానరాడే గోపాల కృష్ణ బాలుడు ॥

॥ చ ॥ మా మంద పాలు త్రాగి
ఏ మంద కేగి నాడో
నల్ల నల్లని వాడు నామములు కలవాడు
కన్నులకు కానరాడే గోపాల బాల కృష్ణుడు ॥

॥ చ ॥ యశోద ఇంటిలోన
ఏ మూల దాగినాడో
కన్నులకు కానరాడే
గోపాల బాల కృష్ణుడు ॥

॥ చ ॥ గోవర్ధన గిరి యందు
గోవుల కాపాడినాడే
కన్నులకు కానరాడే
గోపాల కృష్ణ బాలుడు ॥

Singers : Gayatri,
Madhavi

## 8. NALLA NALLANI VAADU

Nalla nallani vaadu naamamulu kalavaadu
Kannulaku kaanaraade gopaala Krishna baaludu
Kannulaku kaanaraade gopaala Krishna baaludu II

Maa manda paalu thragi
E mandakeginaado
Nalla nallani vaadu naamamulu kalvaadu
Kannulaku kaanaraade gopaala baala krishnudull

Yashoda intilonaa
E moola daaginaado
Kannulaku kaanarade
Gopaala baala krishnudu II

Govardhana giriyandu
Govula kaapaadinaade
Kannulaku kaanarade
Gopaala Krishna baaludu II

గానం : ప్రణవి, శ్యామలి, శ్రావణి

## 9. మా ఇల్లంటే మాకిష్టం

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి

॥ ప ॥ మా ఇల్లంటే మాకిష్టం
మా ఊరంటే మహ ఇష్టం
మా దేశం అంటేను మాకేం
మరీ మరీ ఇష్టం
మా వురంటే మా కిష్టం
మా దేశమంటే మహ ఇష్టం ॥

॥ చ ॥ మా అమ్మంటే మాకిష్టం
మా నాన్నంటే మహఇష్టం
మా దేశంలో మనుషులందరూ
మరీ మరీ ఇష్టం
మా దేశమంటే మాకిష్టం ॥

॥ చ ॥ మా ఇల్లైనా మా ఊరైనా
మాదేశం కనకే ఇష్టం
మా అమ్మయినా, మా నాన్నయినా
మనుషులు గనకే యిష్టం
మా దేశమంటే మాకిష్టం ॥

॥ చ ॥ మా దేశాన్నే దైనా అంటే
మాకు మనసులో కష్టం
మాలో మేం పోట్లాడుకుంటే
మా కెంతైనా నష్టం ॥ మా ఇల్లంటే ॥



CD - 2

Singers: Pranavi,
Shamili, Shravani

## 9. MAA ILLANTE MAA KISHTAM

Writer:
Devulapalli Krishna shastri

Maa illante maa kishtam
Maa urante mahaa ishtam
Maa deshamantenu maakem
Mari Mari ishtam
Maa urantey maakishtam
Maa deshamante mahaa ishtam II

Maa amma ante makishtam
Maa naanante mahaa ishtam
Maa deshamlo manushulandaru
Mari mari ishtam
Maa deshamante maa ishtam
Maa deshamante mahaa ishtam II

Maa illainaa maa urainaa
Maa desham kanake ishatam
Maa ammaiynaa, maanaannainaa
Manushulu ganake ishatam
maa deshamantey maakishtam
Maa deshamantey mahaa kishtam II

Maa deshaanedainaa ante
Maaku manusulo kashtam
Maalo mem potlaadukunte
Maakentainaa nashtam II

గానం : ప్రణవి, తేజస్వి

# 10. ఉడత - సీత

రచన : దేవులపలి కృష్ణశాస్త్రి

ఏరోప్లేన్ తెస్తావా ఉడతా । ఉడతా ।
యూరోపు వెళ్ళాలి ఉడతా । ఉడతా ।
హోరుగాలి కొట్టొచ్చు కారుమబ్బు పట్టొచ్చు
ఏరోప్లేన్ తేలేను సీతా । సీతా ।
యూరోపు రాలేను సీతా । సీతా ।

స్టీమరైన తెస్తావా ఉడతా । ఉడతా ।
సీమకెళ్ళి రావాలి ఉడతా । ఉడతా ।
ఏ తుఫాను వస్తుందో । ఏ కెరటం లేస్తుందో ।
స్టీమరైన తేలేను సీతా । సీతా ।
సీమకైన రాలేను సీతా । సీతా ।

పోనీ ,రైలుబండి తెస్తావా ఉడతా । ఉడతా ।
రామేశ్వరం వెళ్ళాలి ఉడతా । ఉడతా ।
అడుగడుక్కి వంతెనలు నడుమ నడుమ సొరంగాలు
రైలుబండి తేలేను సీతా । సీతా ।
రామేశ్వరం రాలేను సీతా । సీతా ।

కారుగాని తెస్తావా ఉడతా । ఉడతా ।
కాకినాడ వెళ్లాలి ఉడతా ॥ ఉడతా ॥
పెద్దబస్సులెదురొస్తాయ్ ఎద్దుబళ్ళు అడ్డొస్తాయ్ ॥
కారైనా తేలేను సీతా । సీతా ।
కాకినాడ రాలేను సీతా । సీతా ।

పోనీ సైకిలైనా తెస్తావా ఉడతా । ఉడతా ।
సరదాగా వెళ్ళాలి ఉడతా । ఉడతా ।
మలుపు గిలుపు తిరగాలి మనిషొస్తే ఒరగాలి
సైకిలైన తేలేను సీతా । సీతా ।
సరదాగా రాలేను సీతా । సీతా ।

పోనీ రిక్షాఅయిన తెస్తావా ఉడతా । ఉడతా ।
సినిమాకి వెళ్ళాలిఉడతా । ఉడతా ।
అమ్మో ఛడావు ఉతారులుంటాయి, చెమటగ్రక్కుతు తొక్కాలి
రిక్షా అయిన తేలేను సీతా । సీతా। సినిమాకి రాలేను సీతా । సీతా।

అబ్బా । అన్నింటికి ఏదోచెబుతావ్ ఉడతా । ఉడతా1 నన్నేంచేయమంటావే ఉడతా । ఉడతా ।
కాళ్ళురెండు ఉన్నాయి కద సీతా సీతా, నువు కాళ్ళ సవారి నడిపించు సీతా । సీతా।
కాకినాడ మొదలు కొని కాశీ దాక పోవచ్చు సీతా। సీతా । ఓ సీతా సీతా ।

CD - 2

Singers : Pranavi, Tejasvi

# 10. UDATA - SEETHA

Writer: Devulapalli Krishna shastri

Aeroplane testaavaa udata udata
Europe vellaali udata I udata
Horugaali kottochu – kaaru mabbu pattochu
Aeroplane telenu seetha! seetha,
Europe raalenu seetha I seetha II

Steamerainaa thestaava udata ! udata
Seemakelli raavaali udata I udata
Etuphan vasthundo I ekeretam lesthundo I
Steamerainaa telenu seetha I seetha!
Seemaakainaa raalenu seetha I seetha II

Ponee railubandi testaava udata! Udata!
Rameshwaram velalli uduta I uduta I
Adugadukee vantenalu nadamu nadamu sorangaalu
Railubandi telenu seetha seetha ,
Rameshwaram raalenu seetha I Seethall

Carugaani testaaava udata I Udata I
Kaakinaada vellali udata I udata I
Peddabussu edurastaayi edduballu adostaayi
Carainaa telenu seetha I seetha I
Kaakinaada raalenu seetha ! seethall

Poni cyclelainaa testaava udata I Udata I
Sardaaga vellali udata!udata!
Malupugilupu tiragaali manishoste oragaali
Cyclelaina telenu seetha I seetha I
Saradaaga raalenu seetha I seetha II

Poni rickshaw ainaa testaava udata I udata I
Cinemaaki vellali udata!udata!
Ammo chaadav,utaaruluntayi chematagrakutu tokkaali
Rickshawlainaa telenu seetha I Seetha I
Cinemaaki raalenu seetha I seetha II

Abbo annitiki edo chebutaav udata!udata!
Nannem cheyamantaave udata I udata I
kaallu rendunnai kada seetha seetha
Nuvvu kaala savaari nadipinchu seetha seetha
Kakinaada modulukoni kaasidaaka povachu I O 'seetha I Seetha I



## About Saptaparni :

Saptaparni is a cultural center with a special focus on children in the area of traditional art, music, crafts and literature. It is a concept that has been devised to provide children in today's world an alternative space for leisure and learning, interaction and introspection. It provides an ideal learning environment for parents and children alike, to get acquainted with unique ways of relaxation and inter-generational bonding. The emphasis is on activities that revive long forgotten Indian traditions and evoke the rich cultural diversity of our heritage.

**Saptaparni**
Plot no.21, Road No.8, Banjara Hills
HYDERABAD – 500034
Phone : 5566 7707, 55821789
E mail : mail@saptaparni.com